

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 17 మే 2025




## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. 18వ తేదీ పీఎస్ఎల్వీ సి61 రాకెట్ ద్వారా భూమి పరిశీలన శాటిలైట్‌ను గగనతలంలోకి పంపనున్నారు. రాకెట్ల ప్రయోగం విజయవంతం కావాలని పీఎస్ఎల్వీ సి61, భూమి పరిశీలన శాటిలైట్‌ను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో రాకెట్ నమూనాలకు, ఇస్రో ఛైర్మన్ నారాయణన్‌కు వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో ఛైర్మన్‌ను పట్టువస్త్రంతో సత్కరించి, ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ 18వ తేదీ 101 ప్రయోగాన్ని శ్రీహరి కోటలో గగనతలంలోకి ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. పీఎస్ఎల్వీ సి61 భూమిపరిశీలన శాటిలైట్‌ను గగనతలంలోకి తీసుకెళ్లనుందన్నారు. 1962లో ఇండియా నింగిలోని రాకెట్లను పంపడం ప్రారంభించిందన్నారు. 62ఏళ్లలో 63పీఎస్ఎల్వీని ఇస్రో లాంచ్ చేయబోతున్నట్లు తెలియజేశారు.

### లంచం ఇవ్వకుంటే కదలని ఫైళ్లు

# రెవెన్యూ శాఖలో... అవినీతి రాబంధులు

చిన్నస్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి ఉద్యోగి వరకు పైసా లేనిది పనికాదు..

ముడుపులు అందజేస్తే .. చకచకా పనులు

తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటేనే జంకుతున్న సామాన్యులు

పనికో రేటు..లేదంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే

నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించినా.. చేతులు తడపందే పని కావడం లేదంటున్న బాధితులు

కాసుల పంట పండిస్తున్న భూముల వ్యవహారాలు

ఆన్‌లైన్‌లో పేర్లు నమోదుకు రూ.5వేల నుంచి రూ.40వేల వరకు డిమాండ్



దళారుల అవతారమెత్తిన సిబ్బంది

"నాయుడుపేట రెవెన్యూ కార్యాలయంలో రోజురోజుకు అవినీతి జలగలు మితి మీరుతున్నారు. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లి చెయ్యి తడపనిదే ఫైల్ కదిలే పరిస్థితి లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగాలంటే ఎంతో కొంత ముట్ట చెప్పాల్సిందే. ప్రతి చిన్న పనికి ఇంత అంటూ వసూళ్ల పర్వానికి తెరలేపు తున్నారు. ఆన్‌లైన్ విధానంలో కూడా పారదర్శక సేవలని ప్రభుత్వం ఊదర కొడుతున్నా లంచం ఇవ్వందే పని జరగడం లేదు. అవినీతి అన్ని శాఖల్లో బుసలు కొడుతోంది. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు లంచా వతారులుగా మారుతున్నారు. ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటునే సులువుగా డబ్బు సంపాదించేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు."

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట రెవెన్యూ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. నాయుడుపేట రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి రోజురోజుకూ పెరిగిపోతోంది. దొరికితేనే దొంగ లేదంటే దొర అన్న తీరులో అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది చేతులు తడపనిదే పనులు కావడం లేదు. ప్రజలకు జవాబుదారితనంగా సేవలు అందించాల్సిన రెవెన్యూ శాఖలో కొంతమంది రెవెన్యూ అధికారులు, సిబ్బంది బరితెగింపుగా

మిగతా 2లో

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా

# నేడు చెట్లు నాటే కార్యక్రమం

**మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన ప్రదేశాలలో షామియానాలు, టెంట్‌లు ఏర్పాటు చేయాలి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పంచాయతీ, మున్సిపల్ పరిధిలో కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలలో చెట్లునాటే కార్యక్రమం చేపట్టాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా తీసుకోవలసిన చర్యలపై శుక్రవారం డిపిఓ సుధాకర్ రావ్‌తో కలసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి రక్షించుకోవడంలో భాగంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు వారి కార్యాలయం పరిధిలో 5నుండి 10చెట్లను నాటి మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని డిపిఓ జిల్లాస్థాయి అధికారులతో సమన్వయంచేసుకుని నిర్వహించాలని ఆదేశించారు. కనీసం 2000

మిగతా 2లో



## హంద్రీనీవా సుజల స్రవంతి రెండవ దశ ఉపకాలువ పనుల పరిశీలన

మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే అమర్

వివరాలు 8లో



## స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు పక్కాగా అమలు చెయ్యాలి

**ఎండల రీత్యా జిల్లాలో చలివేంద్రాలు, చలువ పందిళ్ళు, షేడ్ నెట్ ఏర్పాటు చేయాలి : కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని, వేసవి ఎండల రీత్యా జిల్లాలో అన్ని ప్రాంతాలలో చలివేంద్రాలు, చలువ పందిళ్ళు , షేడ్ నెట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్వర్ణాంధ్ర స్వచ్చంద్రకార్యక్రమాల అమలు, వేసవి ఎండల దృష్ట్యా సంబంధిత శాఖలు తీసుకోవాల్సిన అంశాలపై తిరుపతి నగరపాలక కమీషనర్ ఎన్.మౌర్య, డిపిఓ సుశీలదేవి, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పటిష్టంగా అమలు

మిగతా 2లో



## నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

మొక్కలను నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలను నాటే కార్యక్రమం మే నెలాఖరు వరకు కొనసాగించాలన్నారు. మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ ఎక్కువ ఉన్న ప్రదేశాలలో, బస్ స్టాప్ లు, కూరగాయలు అమ్మే ప్రదేశాలలో షామియానాలు, టెంట్ లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, చలివేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలని తెలిపారు. పెరుగుతున్న ఎండ తీవ్రత కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తల పై లోకల్ టివి చానల్ లు, ఆటోల పై పోస్టర్లు, తదితరాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలోకి చేరికలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు షాది మంజిల్‌లో శుక్రవారం రాత్రి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా మాజీ టిడిపి మండల



కన్వీనర్, వైఎస్ఆర్సిపి వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని రావిగుంటు పాలెం పంచాయితీ, నిడిగుర్తి పంచాయతీ, మూల పడవ పంచాయతీ గ్రామాల నుండి అజిత్ కుమార్ రెడ్డి అనుషరులు సుమారు 300 మంది పైగా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే చేతులు మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా వాకాడు, నెల్లిపూడి పంచాయతీ నుండి .అట్ల శ్రీహరి, పల్లాపల్లి వెంకటేశ్వర్లు. పైగాల లింగమ్మ .కొండాపురం పంచాయతీ నుండి సుమారు 200 మంది పైగా కార్యకర్తలు నాయకులు టిడిపి పార్టీలు చేరారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వారందరినీ కలుపు కోవాలని పాత నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.

మీరందరూ కలిసి రానున్న స్థానిక సంస్థ ఎన్నికలో 19 పంచాయితీలు సర్పంచులను, 11 ఎంపీటీసీ సెగ్మెంట్లను, జడ్పిటిసులను గెలిపించుకోవాల్సిన బాధ్యత నాయకులందరి మీద ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చిన వారందరూ తిరిగి వెళ్లిపోకుండా నమ్మకంతో కలిసి పనిచేయాలని కోరారు. గతంలో వెళ్లిపోయిన వారందరినీ తాను ఎప్పుడు ఇబ్బంది పెట్టలేదని వచ్చిన వారి అందరు గుర్తుంచుకోవాలన్నారు. కలిసి పని చేసి గూడూరు నియోజకవర్గంలోని టిడిపి పార్టీని పెద్దమ్మ స్థానంలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధు రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ మనోజ్ కుమార్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, కృష్ణమూర్తి, అన్నమేటి చంద్రయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి, బత్తిన ప్రమీల, హరీష్ నాయుడు, జనార్దన్ రెడ్డి, దయాకర్, ఉప అట్ల శ్రీహరి. పోలయ్య.తీపలపూడి రమణయ్య, పల్లాపల్లి వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో... అవినీతి రాబంధులు




(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారు. మండలంలో ఇబ్బడిముబ్బడిగా ఉన్న ప్రభుత్వ భూములను ఇతరుల పేరు మీద ఆన్‌లైన్‌లో ఎక్కించేందుకు భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులం, ప్రజలకు సేవకులం, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన వారమని మరిచిపోయి పైసలు ఇస్తేనే పనులు చేస్తామని నిర్మొహమాటంగా చెబుతున్నారు.. అవినీతికి అవకాశం లేకుండా ప్రభుత్వ శాఖలలోని అధికారులు, సిబ్బంది పనిచేయాలని కూటమి ప్రభుత్వం చెబుతున్న ఈ అవినీతి అధికారులు మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం హెచ్చరిస్తున్న పట్టించుకున్న పాపను పోలేదు.

**రైతుల భూ వివరాల విషయంలో...** రైతుల భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు, మార్పులు, చేర్పుల కోసం తహసీల్దారు కార్యాలయాలకు వందల సంఖ్యలో అర్జీలు వస్తున్నాయి. వీటిని గ్రామస్థాయిలో వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్‌లు పరిశీలించిన తర్వాతే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఆన్‌లైన్‌లో పేర్లు మార్పులు చేర్పులకు డిప్యూటీ తహసీల్దారు, లేదా తహసీల్దారు యూజర్ ఐడీ, డిజిటల్ సైన్ తప్పనిసరిగా అవసరం. ఇటువంటి పనులు చేసేందుకు రెవెన్యూ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు. తమ వాటాతో పాటు పై అధికారుల వాటాలను వసూలు చేస్తున్నారు. వివాదాస్పద భూముల విషయంలో భూమి విస్తీర్ణాన్ని బట్టీ 'మ్యుటేషన్'కు సిబ్బంది ధర నిర్ణయిస్తున్నట్టు సమాచారం.

**భూ వ్యవహారాల్లో కాసుల పంట...** భూములకు సంబంధించిన వ్యవహారాలు రెవెన్యూ అధికారులకు కాసుల పంట పండిస్తున్నాయి. భూముల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మార్పిడి వంటి పనులకు భారీమొత్తంలో మామూళ్లు వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. రియల్ వ్యాపారులు వివాదంలో వున్న భూములను కొనుగోలు చేయడం, తరువాత వాటిని తహసీల్దార్లు లేదా రెవెన్యూ సిబ్బందికి ముడుపులు ఇచ్చి ఆన్‌లైన్ చేయించడం ఆనవాయితీగా మారింది.

**ఉద్దేశపూర్వంగానే జాప్యం...** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు ఎవరైనా తన భూమికి పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేస్తే...రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి, ఎటువంటి వివాదాలు లేకపోతే 45 రోజుల్లోగా పాసు పుస్తకం జారీచేయాలి. అయితే అడిగినంత లంచం ఇస్తే సకాలంలోనే పని పూర్తవుతుంది. లేదంటే ఏవేవో సాకులు చూపుతూ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిప్పించుకుంటారు. భూమికి సంబంధించి ఎలాంటి వివాదాలు లేకపోయినప్పటికీ కుటుంబంలో అందరి సంతకాలు తీసుకోవాలని, పక్క రైతుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకుని రావాలని కొత్త నిబంధనలు పెడుతుంటారు. దీంతో విసుగుచెందిన రైతులు రెవెన్యూ సిబ్బంది అడిగినంత ఇచ్చుకుని పనులు కానిచ్చుకుంటున్నారు.

**రెవెన్యూ సిబ్బందికి కాసులు కురిపిస్తున్న భూముల మ్యుటేషన్**

రైతుల నుంచి కాసులు దండుకునేందుకు రెవెన్యూ సిబ్బంది కొత్త పంథా ఎంచుకున్నారు. లంచాలు ఇచ్చుకుంటేనే భూముల మ్యుటేషన్ చేస్తామంటూ అందినకాడికి దోచుకుంటున్నారు. భూమి డిమాండ్‌ను బట్టి ఎకరాకు 5 వేల నుంచి 40 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి.. నిర్ణీత గడువు నిబంధనను తప్పించుకునేందుకు ముందుగానే రైతులతో బేరసారాలు జరుపుతున్నారు. రైతుల నుంచి కాసులు దండుకునేందుకు రెవెన్యూ సిబ్బంది కొత్త పంథా ఎంచుకున్నారు. లంచాలు ఇచ్చుకుంటేనే భూముల మ్యుటేషన్ చేస్తామంటూ అందినకాడికి దోచుకుంటున్నారు. భూమి డిమాండ్‌ను బట్టి ఎకరాకు 5 వేల నుంచి 40 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి.. నిర్ణీత గడువు నిబంధనను తప్పించుకునేందుకు ముందుగానే రైతులతో బేరసారాలు జరుపుతున్నారు.రైతుల భూముల మ్యుటేషన్.. రెవెన్యూ సిబ్బందికి కాసులు కురిపిస్తోంది. ముడుపులు ఇచ్చుకోకుంటే భూరికార్డుల్లో కొత్త వివరాలు నమోదు చేయడం లేదు. మ్యుటేషన్ జరగకుంటే బ్యాంకుల నుంచి రుణాలు వంటి సౌకర్యాలను అన్నదాతలు పొందలేరు. మ్యుటేషన్ కోసం దరఖాస్తులు స్వీకరించిన 21రోజుల్లోగా పరిష్కరించకుంటే కారణాలు తెలపాలని రెవెన్యూశాఖ నుంచి ఒత్తిడి పెరుగుతుండటంతో కొన్నిచోట్ల సిబ్బంది కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. దరఖాస్తు చేయకముందే రైతులతో వీఆర్వోలు బేరాలు కుదుర్చుకుంటున్నారు. ఆ తర్వాత వీఆర్వో నుంచి వచ్చే మౌఖిక ఆదేశాలతో గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్.. సంబంధిత రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే సంస్కృతి మొదలైంది. స్వీకరణకు ముందే ఒప్పందాలు జరుగుతన్నందున.. 21 రోజుల్లోగా దరఖాస్తులు పరిష్కారమవుతున్నాయి. ఒక్కో రైతు నుంచి వసూలు చేసిన మొత్తంలో వీఆర్వో నుంచి 3, 4 అంచెల్లో తహసీల్దార్ల వరకూ వాటాల పంపిణీ జరుగుతోంది.

**ఉద్యోగంలోంచి తొలగిస్తేనే సమస్యకు పరిష్కారం...** అవినీతికి పాల్పడిన వారిని అధికారులు ముందుగా స్పెండ్ చేసి అనంతరం వారిని తిరిగి విధులకు అనుమతించడంతో అధికారుల్లో భయం ఉండటం లేదని, అవినీతికి పాల్పడే వారిని సస్పెండ్ చేయకుండా ఏకంగా ఉద్యోగం నుంచే పర్మినెంట్‌గా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. దీని వల్ల అధికారుల్లో సైతం భయం పెరుగుతుందని అంటున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి అవినీతి అధికారులపై భరతం పట్టాలని నాయుడుపేట మండల ప్రజలు కోరుతున్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు పక్కాగా అమలు చెయ్యాలి

(మొదటిపేజీ తరువాయి)



చేయాలని, వేసవి ఎండల రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, జిల్లాలో వాతావరణం కొంత చల్లా బడినప్పటికి కూడా వడదెబ్బ తగలకుండా ప్రజలకు జాగ్రత్తలు తీసుకునేందుకు అవగాహన కల్పించాలని, అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు, వాటిని నిర్వహణ చూసుకోవాలని అన్నారు. ఎక్కువ పాదచారులు నడిచే ప్రదేశంలో వైట్ కూల్ పెయింట్, అలాగే ప్రభుత్వ భవనాలపై రూఫ్ టాప్ గార్డెనింగ్, కూల్ పెయింటింగ్ కు వేసేందుకు చర్యలు తీసుకోవాలని, నగరంలోని ట్రాఫిక్ జంక్షన్ వద్ద షేడ్ నెట్స్ ఏర్పాటు , ప్రజలు ఎక్కువ తిరిగే ప్రదేశాలలో ఎండల తీవ్రత రీత్యా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నపిల్లలకు వయసు పైబడిన వారికి వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించడంలో భాగంగా క్యాంపెయిన్స్, హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి ఏదో ఒక జిల్లాలో హాజరవుతున్నారన్నారు. ప్రతి మాసం ఒక థీమ్ బేస్డ్‌గా కార్యక్రమం జరుగుతోందని ప్రతి జిల్లాకు ఒక ర్యాంకు కేటాయిస్తామన్నారు. ఈనెల బీట్ ద హీట్ క్యాంపెయిన్ ఉందని, గత 20 రోజుల వాతావరణంతో పోల్చుకుంటే ప్రస్తుతం వాతావరణం చల్లబడిందని జిల్లాలోని పశ్చిమ ప్రాంతాల్లో రుతుపవనాల ఆగమనం ఆలస్యం అవుతుందని జూలై 15 వరకు ఎండ తీవ్రత ఉంటుందని కావున గ్రామ, పంచాయితీ, మండల అధికారులు ఈ కార్యక్రమం పై శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలో పెన్షన్ పంపిణీ లో జిల్లా మొదటి మూడు స్థానాలలో ప్రతినెలా నిలుస్తోందని, అలాగే ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మన జిల్లా ఉన్నత స్థానంలో నిలిపేందుకు సంబంధిత అధికారులు కృషి చేయగలిగితే జిల్లాకు మంచి ర్యాంకు సాధిస్తుందని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ డబ్ల్యూస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖలు ఈ కార్యక్రమ అమలులో మరింత మెరుగ్గా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాల నిర్వహణకు మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, మండలాల్లో ఎంపిడిఓలు మీరు సంబంధిత ఎమ్మెల్యేలను, ప్రజా ప్రతినిధులను తమ నియోజకవర్గ పరిధిలో కార్యక్రమాలకు హాజరు అయ్యేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. బీట్ ద హీట్ క్యాంపెయిన్‌తో పాటు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు కూడా బాగా నిర్వహించేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ పిల్లల్ని, ప్రజలందరిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రాంతాలలో చాలావరకు చలువ పందేళ్లు, ఏర్పాటు చలివేంద్రాలు ఏర్పాటు, షెడ్ నెట్స్, పక్షులకు జంతువులకు పాత్రల్లో త్రాగు నీరు వంటివి ఏర్పాటు చేశామని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో కూడా వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్, డోర్ టు డోర్ చెత్త సెగ్రిగేశన్ వంటి కార్యక్రమాలపై సెక్రటరీల కు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డి.పి ఓ శుశీలా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని వివరించారు. తాగునీరు లేక పక్షులు చనిపోవడం చూస్తున్నామని పార్కులు, దేవాలయాలు వంటి ప్రాంతాలలో మట్టి పాత్రలలో నీళ్లు ఉంచగలిగితే పక్షులకు, ఇతర జంతువులకు ఎండల దృష్ట్యా నీరు అందించవచ్చు. అన్ని ప్రాంతాలలో నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరిని యాప్ లో నమోదు చేయగలిగితే జిల్లాకు మంచి ర్యాంకు వస్తుందని దీనికి సంబంధిత అధికారులు శ్రద్ధ చూపాలని తెలిపారు. వాటర్ కన్జర్వేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పై కమ్యూనిటీ లెవెల్, హౌస్ హోల్డ్ లెవెల్ లో అవగాహన నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 1200 పశువుల నీటి తొట్టెలు నిర్మించామని వీటిలో నీరు ఎప్పుడూ ఉండేలా చూసుకోవాలని ప్రతి రెండు వారాలకు ఒకసారి వీటిని శుభ్రపరచి నిర్వహణ చేయాలని ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు చూడాలన్నారు. రేపు ప్రతి పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వీటిలో ప్రజలను భాగస్వామ్యం చేసి సంబంధిత ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫెరెన్స్‌లో సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## నారాయణవనం ఎంఈఓగా కస్తూరయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కస్తూరయ్య నాగలాపురం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం.నారాయణవనం ఎంఈఓ గా అదనపు బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంలో వారికి అభినందనలు తెలిపారు.

## వైభవంగా ద్రౌపతి కల్యాణం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని 49కొత్తపల్లి మిట్ట మహాభారతం ఉత్సవంలో



భాగంగా శుక్రవారం ద్రౌపతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దీనికి సెంజి వంశికులు సుబ్రహ్మణ్యం రెడ్డి, సంపూర్ణమ్మ, పురుషోత్తం, లక్ష్మి, ద్రౌపతి కళ్యాణ ఉత్సవం ఉభయ దారులుగా వ్యవహరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగరాజు, సురేష్ బాబు, దేవరాజు రెడ్డి ,సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులకు దరఖాస్తు చేసుకోండి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ సూపర్వైజర్లు, సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాల కోసం అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని మహర్షి అభ్యుదయ సేవా సంస్థ అధ్యక్షులు జ్ఞానశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పదోతరగతి ఆ పైన చదివినటువంటి యువకులకు సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలు, ఫిజికల్ ఫిట్నెస్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తారని, మాస్ సంస్థ ద్వారా అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఈ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. యువకులు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి డిగ్రీ మరియు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన వారికి డేటా ఎంట్రీ ఆపరేటర్లు గాను, మాజీ సైనికులు అయితే వారికి సెక్యూరిటీ సూపర్వైజర్లుగా తీసుకోబడునని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 19వ తేదీలోపు బైరాగి పట్టెడలోని శ్రీ పద్మావతి పార్కు వెనుక వైపున ఉన్నాం మాస్ కార్యాలయంలో దరఖాస్తులను నేరుగా వచ్చి అందజేయాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9392275861 నెంబర్‌లో సంప్రదించాలని జ్ఞాన శేఖర్ రెడ్డి కోరారు.

## 19 నుండి 28 వరకు 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరుకలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో నిర్వహించనున్న 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ ఇంటర్ 10వ తరగతి అడ్వాన్స్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించనున్న పరీక్షలకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. 10వతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఉ. 9.30 గంటల నుండి మ. 12.45 వరకు నిర్వహిం చడం జరుగుతుందని, ఈ పరీక్షలకు 36 పరీక్షా కేంద్రాల లో 8,765 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. అడ్వాన్స్ ఓపెన్ స్కూల్ ఇంటర్, 10 వ తరగతి పరీక్షలు ఉ. 9.30 గంటల నుండి మ. 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అడ్వాన్స్ ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు 9 పరీక్షా కేంద్రాలలో 2,182 మంది విద్యార్థులు, 10 వ తరగతి అడ్వాన్స్ పరీక్షలకు 12 పరీక్షా కేంద్రాలలో 670 మంది విద్యార్థులు హాజరావుతారని తెలిపారు. పరీక్షా సమయంలో పటిష్టమైన బందోబస్త్ నిర్వహిం చాలని పోలీస్ అధికారులను, ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, రవాణా ఏర్పాట్లు చేయాలనీ ఆర్టిసి అధికారులను ఆదేశించారు.

## తిరంగా ర్యాలీ జయప్రదం చేయండి : ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో సైనికులకు సంఘీ భావంగా విజయోత్సవం జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం శ్రీకాళహస్తి పట్టణం బెరివారి మండపం కూడలి నుంచి ర్యాలీగా బయలుదేరి బజార్ వీధి, తేరు వీధి, నెహ్రూ రోడ్డు, నగరి వీధి గుండా తిరిగి బెరివారి మండపం కూడలి వరకు తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడును. ఈ ర్యాలీలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. బిజెపి నేత కోల ఆనంద్ జనసేన పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, జన సైనికులు, ఆర్ఎస్, ఏబివిపి, విశ్వహిందూ పరిషత్తు, భజరంగ్ దళ్, ఎన్‌సిసి విద్యార్థి సంఘాలు, పట్టణ ప్రముఖులు, వాణిజ్య వ్యాపారస్తులు, ఫోర సంఘాలు, అభిమానులు, ముస్లిం క్రిస్టియన్ సోదరులు అందరూ కలిసి తిరంగా ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# డెంగీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి




**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వినయ్ తెలిపారు. శుక్రవారం రొంపిచెర్ల గ్రామ పంచాయతీ పురవీధులలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిని పూర్తిగా నివారించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి తొట్టెలు, నీటి నిల్వలపై మూతలు పెట్టాలన్నారు. దోమల నివారణకు వేపాకు పొగ పెట్టాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి మనిషి నుండి మనిషి కి ఏడిస్ ఈజిప్ట్ అనే దోమల ద్వారా సంక్రమిస్తుందని అన్నారు. దోమలు మంచి నీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడతాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు ఉంచరాదదన్నారు. ఆకస్మికంగా తీవ్ర జ్వరం, తలనొప్పి, విపరీతమైన కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, కళ్ళు నొప్పులు, కంటి కదిలికలు తగ్గడం, శరీరంలో ఎర్రటి దద్దోళ్ళు రావడం, అధిక దాహం, నోరు ఎండిపోవడం డెంగ్యూ జ్వరం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇంటి లోపల, ఇంటి బయట నిల్వ ఉన్న నీటి పాత్రలపై మూతలు వేయాలనిసూచించారు. వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారబోసి, పాత్రలను శుభ్రపరిచి, పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్ రెడ్డెప్ప, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల చొరవతో గ్రామీణ రోడ్ల నిర్మాణం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాపా నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి మండలం తొండమనాడు వరకు నిర్మించిన నూతన రోడ్ల గురించి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా నాకు ధన్యవాదాలు చెప్తుంటే కలిగే ఆనందం వర్ణించలేనిది అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హర్షం తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు సమస్యలను పరిష్కారం చేయడానికి నేను శక్తి వంచన లేకుండా కృషి చేస్తూనే తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కన్నుల్లో ఆనందం చూడడం కోసం నేను నిరంతరం పనిచేస్తా ప్రభుత్వ యంత్రాంగాన్ని చేయిస్తానని తెలిపారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పలు ఇంటర్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం చిత్తూరు నగరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఐఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 35 కేంద్రాలలో సప్లిమెంటరీ పరీక్షల భాగంగా శుక్రవారం సదుం, సోమల, పుంగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మదర్ థెరీసా జూనియర్ కళాశాల, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పలమనేరు, శ్రీవాణి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బంగారుపాల్యం, చిత్తూరులోని పిసిఆర్ జూనియర్ కళాశాలలను సందర్శించారని ఆయన తెలిపారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు బాలసుబ్రమణ్యం, దయానంద రాజు, శరత్ చంద్ర శేఖర్‌లు కలిసి 9, ఫ్లయింగ్ సిట్టింగ్ స్క్వాడ్‌లు-12 కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఉదయం జరిగిన మొదటి సంవత్సర పరీక్షల్లో జనరల్ విభాగం లో 5,539 మందికి గాను 5248 మంది విద్యార్థులు హాజరై 291 మంది గైర్హాజరయ్యారని, అదే విధంగా వొకేషనల్ విభాగంలో 315 మందికి గాను 40 మంది గైర్హాజరుకాగా 275 మంది విద్యార్థులు హాజరయ్యారని, అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సంవత్సరం పరీక్షలలో జనరల్ విభాగంలో 1432 మందికి గాను 1343 మంది విద్యార్థులు హాజరై 87 మంది గైర్హాజరయ్యారని , అదే విధంగా వొకేషనల్ విభాగం లో 122 మందికి గాను 8 గైర్హాజరు కాగా 114 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఉదయం జరిగిన పరీక్షలో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్ నమోదయ్యారని శ్రీనివాసులు పేర్కొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో 189 కొత్తపల్లి అంగన్వాడి కేంద్రంలో బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ తోయజాక్షి పాల్గొన్నారు. తోయజాక్షి మాట్లాడుతూ బాల్యవివాహాలు పూర్తిగానిర్మూలిద్దాం. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చట్టరీత్యా నేరం. బాల్యవివాహాలను ద్వారా జీవితం మొత్తం కష్టాలు పాలవుతామని బాలికలకు సూచించారు. బాలికలు ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం మంచి ఆహారం సూచించారు. సమాజంలో జరిగే బాలికలపై అత్యాచారాలను ధృఢంగా ఎదుర్కోవాలని బాలికలకు సూచించారు. బాలికలు తమను తాము కాపాడుకో గల శక్తి కలిగి ఉండాలని బాలికలకు తెలిపారు. బాలికల శ్రేయస్సు కోసం ప్రభుత్వము కిశోర వికాస కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలను జరగకుండా చూడాలని, అలా ఎవరైనా బాల్యవివాహాలకు ప్రోత్సహిస్తే చట్టరీత్యా నేరమని తోయజాక్షి తెలిపారు. బాలికలు పోషణ అభియాన్లో భాగమై ఆరోగ్య పోషణ బలవర్ధమైన ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందించేటట్లు చూపించారు. ఆరు సంవత్సరాల లోపల పిల్లలను బరువు ఎత్తు వారి స్థితి సాధారణ స్థితికి వచ్చేటట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయడం జరిగిందన్నారు. వేసవి సెలవుల్లో కిశోర వికాసం కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రం ద్వారా బాలికలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ తోయజాక్షి, సర్పంచ్ పెరిల్లా, అంగన్వాడీ టీచర్లు గౌరీ రాణి,నిర్మల, ఆశా వర్కర్లు ఇళయవతి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

**- జండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా జండా ఊపి ర్యాలీని శుక్రవారం ప్రారంభించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బాలకృష్ణ నాయక్, మెడికల్ కాలేజీ నుండి స్విమ్స్ సర్కిల్ వరకు జరిగింది.అనంతరం డెంగ్యూ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 59 డెంగ్యూ కేసులు జిల్లాలో నమోదు అయ్యాయి అన్నారు.డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారి గా 2010 మే 16 నుంచి జాతీయ డెంగ్యూ దినోత్సవంను ప్రారంభించారని వర్షాకాలం ముందు వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరగడం వల్ల ప్రభుత్వం చర్య తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంకోసం ఈ డెంగ్యూ దినం ను ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలియజేసారు.ఈ వ్యాధి వ్యాప్తి చెందే కాలం ప్రారంభమయ్యే ముందు ప్రజలకు అవగాహన కల్పించాలనేది దీని ముఖ్య ఉద్దేశ్యం. జూన్ , సెప్టెంబర్ మధ్య డెంగ్యూ కేసులు తరచుగా పెరుగుతాయి కాబట్టి మే నెలను ఎంపిక చేశారు. స్థానిక మునిసిపాలిటీలు, పాఠశాలలు, ఆరోగ్య కార్యకర్తలు కమ్యూనిటీ సమూహాలు జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి చేతులు కలుపుతున్నాయన్నారు. డెంగ్యూ జ్వరం అనేది డెంగ్యూ సోకిన ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్ ఇది సాధారణంగా అధిక జ్వరం, కీళ్ల నొప్పులు, తలనొప్పి మరియు చర్మపు దద్దుర్లు కలిగిస్తుంది. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, డెంగ్యూ అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది మరియు ప్రాణాంతకం కావచ్చు అని తెలియజేసారు.అత్యంత ప్రమాదకరమైన భాగం డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, ఇది షాక్ మరణానికి దారితీస్తుంది. పిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు ఎక్కువ ప్రమాదంలో పడతారు. డెంగ్యూను నివారించడానికి ఉత్తమ మార్గం దోమలు పెరగడం నివరించాలన్నారు. ఈ ఏడిస్ దోమలు ఎక్కువగా కూలర్లు, పూల కుండీలు, బకెట్లు మంచి నీటి ట్యాంకుల వంటి శుభ్రమైన, నిలిచిపోయిన నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. ఈ దోమలు సాధారణంగా పగటిపూట కుడతాయి. ఎవరికైనా డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే, వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అని తెలియజేసారు. డెంగీ వ్యాధి నివారణకు ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవి, మంచి నీటి ట్యాంకులనువారానికి ఒకసారి శుభ్రపరచి ఎండిన తరువాత నీటిని నింపుకోవడం చేయాలన్నారు. దోమల బారిన పడిన ప్రాంతాల్లో పురుగుమందులను పిచికారీ చేయడం వ్యాప్తి చెందుతున్న కాలంలో జ్వర క్లినిక్‌లను ఏర్పాటు చేయడం.సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా శ్రీనివాసులు రెడ్డి , జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్, శ్రీనివాసులు, మురళి కృష్ణ , కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబునె హు రెడ్డి హెచ్ యి ఓ, ఇతర అధికారులు సబ్ యూనిట్ అధికారులు, మలేరియా ఆఫీస్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.





## చిత్తూరు ఆర్‌టిసి -2 డిపో లో మాక్ డ్రిల్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులు శుక్రవారం చిత్తూరు ఆర్టిసి -2 డిపోలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్కర పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, క్షతగాత్రులకు వీలైనంత తొందరగా వైద్య సహాయం అందించడం, ఇతర చర్యల పై పోలీస్, అగ్నిమాపక, వైద్య శాఖ ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసే విధానంను అధికారులు ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ చుట్టు పక్కల ప్రదేశాలలో అనుమానించదగ్గ వ్యక్తులు, వస్తువులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు అడిషనల్ ఎస్పి కృష్ణ కిశోర్, ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుమప, డిఎం అండ్ హెచ్ ఓ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డిచిత్తూరు ఆర్టిసి -2 డిపో మేనేజర్ దీప్తి సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలు ఇచ్చే విలుతులను సకాలంలో పరిష్కరించాలని మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో "ప్రజాదర్బార్" కార్యక్రమంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. పలు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. నీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు మరమ్మతులు వంటి సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 24 వినతులు అందాయి. ప్రజల నుంచి అందిన వినతులను ఆన్ లైన్లో సంబంధించిన శాఖల అధికారులకు పంపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులు ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా అందిన వినతులను సకాలంలో విచారించి, పరిష్కరించి నివేదికలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సహాయకులు కుమారస్వామి యాదవ్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు, డీటీ ఇబ్రహీం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ప్రింట్

**- రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ**
**- తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి నారా లోకేష్ అడుగులేస్తున్నారు**
**- లోకేష్‌కు అభినందనలు తెలియజేసిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ప్రింట్ అని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని, రాయలసీమలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపా రు. రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ పట్టనుందన్నారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజక వర్గం, బేతపల్లిలో రూ.22 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న రెన్యూ ఎనర్జీ కాంప్లె క్స్‌కు శుక్రవారం మంత్రి నారా లోకేష్ బాబు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఎంపీ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లోకేష్ బాబుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుందని, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారథ్యం వహిస్తుందన్నారు. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్‌గా మారుతున్న ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హాకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మంత్రి నారా లోకేష్, రెన్యూ చైర్మన్ సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్కు వచ్చిందన్నారు. ఇందులో నారా లోకేష్ కృషి ఎనలేదని, తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేష్ అడుగులే స్తున్నారని చిత్తూరు ఎంపీ కొనియాడారు. పునరు త్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనే లక్ష్యంగా లోకేష్ బాబు ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో పాటు గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఏపీ సిద్ధంగా ఉందనడానికి ఇదో నిదర్శనమన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందనీ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుందని ఎంపీ చెప్పారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహార చతుర్ధ హెూమం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహార చతుర్థి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో అంజజి గణపతి కన్య మూల గణపతి సన్నిధానం వద్ద సంకటహార చతుర్థి హెూమాన్ని దేవస్థానం వేద పండితులు. పురోహితులు అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, దేవస్థానం సూపర్డెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. ఆలయ అధికారులు. సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే.. అద్భుత విజయాలు సాధించవచ్చు

**-విద్యార్థులకు "రిమ్స్" కళాశాల ప్రిన్సిపాల్ సూచన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే.. అద్భుత విజయాలు సొంతం చేసుకోవచ్చని రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (రిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రిమ్స్ కళాశాల నందు ఎంబీఏ పూర్తి చేసిన పిజి విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ప్రతి అడుగు ఒక గుణపాఠంగా భావించి వారి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలను సాధించి వారి తల్లిదండ్రుల మరియు గురువుల రుణం తీర్చుకోవాలని కోరారు. అనంతరం జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సబికులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వై.కొండారెడ్డి, డైరెక్టర్ వై.విజయ్ రెడ్డి, ఎంబీఏ హెచ్‌ఓడి, ఎంసీఏ హెచ్‌ఓడి, ఉపాధ్యాయులతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



# మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## - గిట్టుబాటు ధర నిర్ణయం పై రైతు సంఘ నాయకులు, వ్యాపారస్తులు, ఫ్యాక్టరీ యజమానులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్ వేంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మామిడి రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, తగిన గిట్టు బాటు ధరలు కల్పించేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ మిని సమావేశపు హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మామిడి ఫ్యాక్టరీ యాజమానులు, రైతు సంఘ నాయకులు, వ్యాపారస్తులుతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మామిడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే మామిడి



సీజన్‌కు సంబంధించి జిల్లాలో నెలల వారీగా వచ్చే మామిడి దిగుబడి అంచనాలను పరిశీలించి, రైతులకు తగిన మద్దతు ధర అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులను కోరారు. రైతులు తమ పంటను పూర్తిగా పక్వానికి వచ్చిన తరువాత మాత్రమే కోయాలని, అదేవిధంగా ఒకేసారి కోతకు దిగకుండా దశల వారీగా పంట కోయడం ద్వారా మార్కెట్‌లో స్థిరత్వాన్ని సాధించి, లాభదాయకతను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. రైతులు, ఫ్యాక్టరీ యజమానులు ఎవరు నష్టపోకుండా ఉండేలా స్థిరత్వం కలిగిన ధరలు నిర్ణయించాలని రైతు నాయకులు, ఫ్యాక్టరీ యజమానులు జిల్లా కలెక్టర్ ను కోరగా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో రైతులు నష్టపోకుండా మధ్యవర్తులు ఎవరూ లేకుండా ఇటు ఫ్యాక్టరీ యజమానులు మామిడి రైతులు ఇరువురు నష్టపోకుండా గిట్టు బాటు ధర కల్పించే దిశగా ప్రభుత్వం యోచిస్తోందని, అందుకు జిల్లా లోని అధికారులు అందరూ ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి మామిడిపళ్ళను దిగుమతి చేసుకోవడం ద్వారా జిల్లాలోని మేము తీవ్రంగా నష్టపోతున్నామని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఉమ్మడి చిత్తూరు తిరుపతి, అన్నమయ్య జల్లాలకు సంబందించిన మామిడి రైతులు, రైతు సంఘ నాయకులు, ఫ్యాక్టరీ యజమానులతో మరొక సమావేశం నిర్వహించాలని వారు కోరారు అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో మరొక సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖాధికాదికారి దశరథ రామి రెడ్డి, సూక్ష్మ నీటి పారుదల అధికారి, మండల ఉద్యాన అధికారులు, ఫుడ్ మరియు పల్ప్ ప్రాసెసింగ్ పరిశ్రమ అధికారులు, రైతు ఉత్పత్తిదారు సంఘాల సమాఖ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి శుక్రవారం ఉదయం భారీ బంగారు కానుక విరాళంగా అందింది. కలకత్తాకు చెందిన సంజీవ్ గోయెంకా 3.63కోట్లు విలువైన 5.267 కేజీల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు. ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జి గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వివిధ సమస్యల పై కలెక్టర్, ఎమ్మెల్యేకు అర్జీలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని తొండవాడ స్వర్ణముఖి వంతెన వరుసగా నీటిలో మునిగిపోవడం వల్లప్రధాన రహదారి మూసుకుపోతోంది. అలాగే, పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై చంద్రగిరి, పాకాల మండలాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఐతేపల్లి వద్ద వంతెనలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల వంతెనలు కూలిపోవ డంతో స్వర్ణముఖి నదిపై తన పల్లి,చిగురువాడ,తిరుచానూరు కూలిన వంతెనలు మంజూరు చేయాలని, జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణంగా చంద్రగిరి పాకాల మధ్యలో, రంగంపేటలో, దామలచెరువులో మొత్తం మూడు 108 లు మంజూరు చేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేసినట్లు, అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులకుతెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెలుగు సినిమా నిర్మాత, రాజకీయ నాయకుడు , 16వ ఆర్థిక కమిషన్ సభ్యులు డా. సౌమ్యకాంతి ఘోష్ , సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్, తెలంగాణ ఎమ్మెల్సీ మహేంద్ర రెడ్డి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఉగ్రవాదం అంతం కావాల్సిందే: ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత సైనికులకు మద్దతుగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని గాంధీ మందిరం వద్ద నుంచి పాతబస్టాండ్ సెంటర్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, ఆయా పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, ముస్లీం మతపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాయుడుపేట పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గాంధీ మందిరం వద్ద నుండి బజార్ వీధి దర్గా రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ మాట్లాడారు. దేశభద్రతలో భాగంగా భారత సైన్యం ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలను మట్టు పెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో అసువులు బాసిన వీర సైనికులకు సంతాపం తెలియజేశారు. వారికి మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రంగనేని కృష్ణయ్య, పట్టణ బిజెపి అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్, అవధానం సుధీర్, పలుకూరు ముత్యాలయ్య, జువ్వలపాటి మస్తాన్,మొండెం బాబు, వినుకొండ ధనంజయ, చేవూరు జంగయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి వెళ్లిన గంగమ్మ తల్లి

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఈనెల 14, 15, 16, వ తేదీలలో పలమనేరులో శ్రీ తిరుపతి గంగమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 14వ తేదీ శిరస్సు మెరవెన, 15వ తేదీ గంగమ్మ విశ్వరూప దర్శనం, 16వ తేదీ గంగమ్మ తల్లి జల్దికి తరలింపు చేపట్టడం జరిగింది. గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి కర్ణాటక తమిళనాడు ఆంధ్ర రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. గంగమ్మ తల్లికి ప్రజలు భక్తిశ్రద్ధలతో తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. గంగమ్మ తల్లి జాతర, ఊరేగింపు సందర్భంగా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. భారీగా పోలీస్ బందోబస్తు పలమనేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్, సీఐ నరసింహారాజు, గంగవరం సీఐ ప్రసాద్, పలమనేరు అర్బన్ ఎస్ఐ స్వర్ణ తేజ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. అదేవిధంగా గంగమ్మ తల్లిని ఊరేగింపుగా తీసుకువెళ్లి సాంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాన్ని ముగింపు చేశారు. గంగమ్మ తల్లి జాతర సందర్భంగా దొంగలున్నారు జాగ్రత్త అంటూ పోలీసు వారు మైకులలో తెలుపుతున్నారు. ప్రజలు బ్యాండ్ వాయిద్యాలతో బుట్టి బొమ్మలతో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర నిర్వహించడం జరిగింది.



## టిడిపి గ్రామ కమిటీ అధ్యక్ష జనరల్ కార్యదర్శుల నియామకం

**పాకాల, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం చెన్నుగారి పల్లె పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్ష జనరల్ కార్యదర్శుల నియామకం శుక్రవారం జరిగింది. ఈ మేరకు గ్రామకమిటి అధ్యక్షుడిగా గోపి జనరల్ సెక్రెటరీగాలి పి లోకేష్ నియమించబడ్డారు. గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం లో భాగంగా తాము తెలుగుదేశం పార్టీని పటిష్టంగా విస్తృత పరిచి అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పార్టీ ఔన్నత్యం కోసం శ్రేయస్సు కోసం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని గోపి, జనరల్ సెక్రెటరీ లోకేష్ తెలియజేశారు.





## నిరుపేద కుటుంబానికి వైద్యం కోసం సహాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ మహిళా కళాశాల పూర్వ విద్యార్థి వాళ్ల నాన్నకి ఆరోగ్యం సరిలేదని, బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్ స్టేజ్‌లో హాస్పిటల్‌లో ఉన్నారని తెలుపగా. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోటకి నా స్నేహితులు ద్వారా కొంత కలెక్ట్ చేసి నిరుపేద మహిళలకు వైద్య ఖర్చులకు సహాయం చేయడం జరిగింది. జనసేన పార్టీ నుండి వినుత కోట 15000 రూపాయలు జనసేన పార్టీ నుంచి సహాయం అందించారు, స్నేహితులు ద్వారా వచ్చి అమౌంట్ 16,000 మొత్తం 31000 రూపాయలు ఆ కుటుంబానికి వినుత కోట ఆదేశాలు మేరకు స్వయంగా నెల్లూరు హాస్పిటల్ కి వెళ్లి అందించడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులు వినుత కోటకి, నాయకులకు, వీర మహిళలకు, పేట చిరంజీవి స్నేహితులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో హెల్త్ సూపర్వైజర్ మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బౌండ్ వీధిలో కాపురం ఉన్న వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్నటువంటి గురుస్వామి (44) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఇతను తిరుపతి జిల్లా దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గురుస్వామి మృతి పట్ల వైద్యాధికారి ఉదయశ్రీ తన సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గురు స్వామి విధి నిర్వహణలో నిబద్ధత వ్యవహరించే వారిని తెలిపారు. గురుస్వామి భౌతిక కాయనికి జిల్లాలోని హెల్త్ అసిస్టెంట్లు సంఘం నాయకులు వారి సిబ్బంది భారీ ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం పై వైద్య సిబ్బంది ర్యాలీ

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తిర పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వైద్యాధికారి భువనేశ్వరి మాట్లాడుతూ మూడు పద్ధతులను పాటించండి, డెంగ్యూ ఓడిద్దాం, పరిశీలించండి పరిశీమిచండి, శుభ్రం చేయండి శుభ్రం చేయండి, మూతలు పెట్టండి, ఇంటి చుట్టూ పక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటిని ఉంచకుండా చూడాలి, ఇటువంటి నీటి నిల్వను శుభ్రం చేయండి లేదా తొలగించండి, నీరు నిల్వ ఉంటే తొట్టెలు డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచండి అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## బాపూజీ ఉద్యానవనంలో మొక్కలు నాటే కార్యక్రమం

**పలమనేరు, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ -ఆంధ్ర స్వచ్ఛ- దివాస్‌లో భాగంగా ప్రతి నెల ప్రతి మూడవ శనివారం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించవలెనని ఆదేశించి ఉన్నారు. కావున పలమనేరు పురపాలక సంఘము నందు 17వ తేదీ మూడవ శనివారం ఉదయం 10 గంటలకు పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి వారి ఆధ్వర్యంలోబీట్ ది హీట్ పురస్కరించుకొని దండపల్లి రోడ్డు లోని శ్రీనాథ్ లేఅవుట్ నందు, పురపాలక సంఘంలోని బాపూజీ ఉద్యానవనం నందు మొక్కలు నాటే కార్యక్రమం జరుగునని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## గేట్‌లో పవన్ కుమార్ సత్తా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మక గేట్-2025 పరీక్షలో శ్రీకాళహస్తికి చెందిన సీనియర్ పాత్రికేయులు చుక్కల సుబ్బారావు కుమారుడు చుక్కల పవన్ కుమార్ సత్తా చాటారు. దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ ఉండే గేట్ పరీక్షలో చుక్కల పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం విశేషం. గేట్ లో పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించడానికీ, నెలకు 10 వేలు చొప్పున జాతీయ ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధించారు. పవన్ కుమార్ మదనపల్లి మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు.




## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే.. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ

### - కమిషనర్ పి నరసింహ ప్రసాద్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం



నగరపాలక పరిధిలోని శాంతినగర్ కాలనీలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. దోమల వల్ల వ్యాప్తి చెందే రోగాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దోమలు కారణంగా డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందుతాయని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూడాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, తొట్టెలు, కుండీలు, ఇతర నిరుపయోగ పాత్రలో నీరు నిల్వచేరకుండా చూడాలన్నారు. అనంతరం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పలు గృహాలను తనిఖీ చేసి నిల్వ నీటిని తీయించారు. యాంటీ లార్వెల్ కార్యక్రమాలు చెపట్టారు. నిల్వ నీటిలో దోమ లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, ఏఎన్ఎం, మలేరియా విభాగం అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా యుపిఎస్సి పాతపేట నందు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం మే 16వ తేదీ జాతీయ డెంగు దినోత్సవం జరుపుకుంటా మని ఈ సంవత్సరము మూడు పద్ధతుల ద్వారా దోమ కాటు వలన వచ్చు వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగు మెదులు వ్యాపి వ్యాధి ఫైలేరియా మొదలగు వ్యాధులను నివారించుటకు మూడు పద్ధతులు పాటించాలని దీనితో డెంగ్యూ ఓడించడం జరుగుతుందని అందులో మొదటి పద్ధతి పరిశీలించడం దోమ లార్వాలను నీటి నిల్వలను రెండవ పద్ధతి నీటి నిల్వలను తొలగించడం లేదా శుభ్రం చేయడం మూడవ పద్ధతి మూతలు పెట్టడం నీటి నిల్వలపై తప్పక మూతలు పెట్టుట ఈ మూడు పద్ధతుల ద్వారా దోమ లాభాలను వృద్ధి చేయకుండా చేయడము సాధ్యపడుతుందని ఈ పద్ధతుల ద్వారా గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లో గణనీయంగా దోమల ద్వారా వచ్చు వ్యాధులను నివారించడం జరుగుతుందని అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని సూచించడం జరిగినది. ఇందులో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఈ దోమల ద్వారా వచ్చు వ్యాధుల నివారించుటలో చిత్తశుద్ధిగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసి పురవీధులకుండా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సుజాత,జయంతి, కృష్ణవేణి, అరుణ, ఆశలు భార్గవి, వైలెట్ గీత, మొదలగువారు పాల్గొన్నారు.



# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షకు 760 మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శుక్రవారం తిరుపతి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 760 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ప్రాంతీయ తనిఖీ అధికారి జివి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఇందులో ఉదయం సెషన్ కు సంబంధించి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్ పేపర్ - ఎకనామిక్స్ పేపర్ - మరియు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడ్డాయి.జిల్లాలో 64 జనరల్ మరియు 12 ఒకేషనల్ కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 10,281 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా,9,623 మంది హాజరయ్యారు. జనరల్లో 646 మంది, ఒకేషనల్లో 12 మంది, మొత్తం 658 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం సెషన్ కు సంబంధించి మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు సెకండ్ ఇయర్ ఫిజిక్స్ పేపర్ - ఎకనామిక్స్ పేపర్ - ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. 24 జనరల్, 11 ఒకేషనల్ కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి.మొత్తం 1,570 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా,1,468 మంది హాజరయ్యారు.జనరల్లో 97, ఒకేషనల్లో ఐదుగురు, మొత్తం 102 మంది గైర్హాజరయ్యారని వివరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి త్రాగునీటి వసతి,మెడికల్ క్యాంపులు, పోలీసు బందోబస్తు,సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి అన్ని ఏర్పాట్లు చేపట్టామని, విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేసినట్లు ఆర్.ఐ.ఓ పేర్కొన్నారు.

### షార్ కె.ఆర్పి. స్కూలో విషాదం..

## స్కూల్ పై నుంచి పడి దోతరగతి విద్యార్ధి మృతి



**నాళ్ళూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** పట్టణ ప్రాంతంలో షార్ ఉద్యోగస్తులు కాలనీ కె. ఆర్పి.లో పదో తరగతి విద్యార్థి మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు పులికాట్ నగర్ (కే ఆర్పి ) కాలనీలో ని స్పేస్ సెంటల్ స్కూలో పదవి తరగతి చదువుతున్న ఇష్రాత్ ఆలీ గురవారం మిద్దెపై ఆడుకొంటున్న సమయంలో భవనంపై నుంచి కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన ఇష్రాత్‌ని వెంటనే చెన్నై లోని రామ చంద్ర హాసు పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఆ విద్యార్థి మృతి చెందాడు. దీంతో ఇష్రాత్ తల్లి తండ్రులు. బందువు యి సోకసంద్రంలో మునిగి పోయారు. ఈ ఘటన లో స్కూల్ నిర్వాహణపై ప్రశ్నలు తలెతన్నాయి. వేసవి సెలవుల్లో స్కూల్స్ ఎందుకు తీసి ఉంచారు. విద్యార్థుల భద్రతపై తీసుకున్న చర్యలేంటి అనే దానిపై ప్రశ్నల ఎదురౌతున్నాయి. జరిగిన ఘటన పై ఇటు. స్కూల్ ఇన్‌చార్జి కాని అటు. షార్ అధికారులలో స్పందన లేక పోవడంతో మృతి చెందిన ఇష్రాత్. తల్లి తండ్రులు. ఆ వేద న వ్యక్తం చేస్తున్నారు.

## రామభద్రాపురంలో సర్వసభ్య సమావేశం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ సర్పంచ్ గోళ్ళ హరిణి హేమాద్రి నాయుడు అధ్యక్షతన పంచాయతీ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శిరీష హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరిణి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో గత పది మాసాల్లో సుమారు 75 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామపంచాయతీ భవనము నిర్మాణము , తాగునీటి బోర్లు మోటర్లు, నూతన సిమెంట్ రోడ్లు మరియు వంతెనలు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి సహకరించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీడీవో కలిసి నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. 2025 - 26వ ఆర్థిక సంవత్సరం గాను పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి వార్డ్ సభ్యుల సమక్షంలో చర్చించి అనుమతులు పొందినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరళ వెంకటేష్, వార్డు సభ్యులు కళావతి ,మల్లిక దూర్వాసులు, సత్య గ్రామ పంచాయతీ సెక్రటరీ ముత్తుకుమార్ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం హర్షనీయం




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నివాసం ఉంటున్న కురబల ఎన్నో ఏళ్ల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. కురబల ఆరాధ్యదైవమైన భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటుకు తిరుపతి నగర్ పాలకు సమస్త ఆమోదించడం పట్ల కురబలు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా కురభా కురవ సంఘం అధ్యక్షులు రెడ్డప్ప తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో కురబ సంఘం అధ్యక్షు లు రెడ్డప్పతో పాటు ఆ సంఘం ప్రతినిధులు మాట్లా డారు. భక్త కనకదాసు శ్రీకృష్ణుడికి పరమ భక్తుడిగా, శ్రీ వెంకటేశ్వర స్వామిని ఎంతో భక్తిగా సేవించే భక్త కనకదాసు విగ్రహాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయడాన్ని తామంతా ఎంతో సంతోషిస్తున్నామని చెప్పారు. తిరుపతిలో భక్త కనకదాసు విగ్రహం చొరవ చూపించిన బిసి మంత్రి సవితమ్మకు రుణపడి ఉంటామ న్నారు. విగ్రహం ఏర్పాటుకు అనుమతించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతి నిధులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో రెడ్డి కుమార్ నాగేశ్వరరావు వెంకటప్ప, నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో చదరంగం క్రీడపై శిక్షణ




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధి శ్రీ సరస్వతీ శిశు మందిరం ది చిల్డ్రన్ చెస్ అసోసియేషన్" శ్రీకాళహస్తి ఆధ్వ ర్యంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ మొదలైనది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధి ఎల్ మంగిరెడ్డి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ శిశు మందిరం నిర్వాహకు లచే ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో చెస్ నిర్వాహకులు సురేష్ బాబు, అంజూరు బాలసుబ్రమణ్యం, సూర్య ప్రకాష్, శ్యామ్ ప్రసాద్, భక్తవస్చలం రొటీరియన్ గణేష్, సుబ్రమణ్యం పాల్గొనగా సురేష్, చంద్ర సంజయ్, క్లాసులు నిర్వహించారు. మొదటిరోజు 124 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 25 వతేదీ వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

## చెరువులలో జంగిల్ క్లియరెన్స్ చేయండి మంత్రికి వినతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**



పట్టణానికి ఆనుకుని ఉన్న చెరువులలో జంగల్ క్లియర్ చేసి మరమ్మత్తులు చేయాలని శుక్రవారం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామయ్య నాయుడు కు టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ కార్యకర్తలతో వెళ్లివినతి పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పుంగనూరు మీదగా వీకోటకు వెళ్తున్న సమయంలో వారిని కలసి పుంగమ్మ చెరువు సుబ్బమ్మ చెరువు రాయలచెరువులలో జంగిల్స్ క్లియర్ చేసి మరమ్మత్తులు చేయాలని మంత్రి కి విన్నవించామని వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈకార్యక్రమంలో నూరుల్లా అనిల్ రాయల్ పర్వీన్ వరదరాజులు నూర్ షా అఫ్రోజ్ జగదీష్ మజ్జూర్ నూర్ సుహేల్ ముబారక్ లక్ష్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి వేద పాఠశాలల్లో ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టిటిడి వేద పాఠశాలలో ప్రవేశాలకు 2025 -26 విద్యాసంవత్సరానికి గాను అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. టిటిడి ఆధ్వర్యంలో నడపబడుచున్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠములు (పాఠశాలలు) 1. వేద విజ్ఞాన పీఠం, ధర్మగిరి, తిరుమల 2. కీసరగుట్ట, 3. విజయనగరం, 4. ఐ. భీమవరం, 5. నల్గొండ, 6. కోట ప్పకొండ నందు బోధింపబడు వివిధ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన బాలుర నుండి అనగా వైదిక సంప్రదాయం ప్రకారం ఉపనయనం కాబడి మరియు నిర్ణీత వయస్సు, విద్యా ప్రమా ణాలు కలిగిన వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు పాఠశాలల యందు బోధింప బడు వివిధ కోర్సుల వివరాలు, అర్హత, ఆవశ్యకత, దరఖాసు, ఇతర వివరాలకు టిటిడి వెబ్ సైట్ నందు తిలకించవచ్చును. 2025 మే 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్జ్ పూర్ణిమ దేవి



**పాకాల , మేజర్‌న్యూస్ :** త్రిమత ఏకైక గురువు , ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి , శ్రీశ్రీశ్రీ ఆచా ర్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో శుక్రవారం పాకాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి బంగారు పాళ్యం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసునామ సంవత్సర త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైత శకం-47)ను పాకాల కోర్టు జడ్జి పూర్ణిమాదేవి, పాకాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లాయర్ గురుస్వామి నాయుడు ఆవిష్కరించారు. అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్లను న్యాయ వాదులు ప్రవీణ్, గౌరీ శంకర్ రాజు, సుబ్రహ్మణ్యం రెడ్డి, గురుస్వామి నాయుడు, భాస్కర్ రెడ్డి, చంద్ర మోహన్ లకు కోర్టు కార్యాలయ సిబ్బంది వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారు పాలెం అధ్యక్షుడు బాలాజీ, పాకాల మాధవరెడ్డి, నాగరాజ ఆచారి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించారన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత,, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించారన్నారు.

# పాడి రైతుల అభ్యున్నత ప్రభుత్వ ధ్యేయం

**- కృష్ణాపురం, సత్యవేడులలో పశువుల దాణా పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**- బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**



**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం 10 గంటలకు నాగ లాపురం మండలంలోని కృష్ణాపురంలో, సాయంత్రం మూడు గంట లకు సత్యవేడులో వ్యవసాయ శాఖ నిర్వహించిన పాడి రైతులకు సబ్సిడీ పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగిం చారు. పాడి రైతులు నష్టపోకూడదు అనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సబ్సిడీకి పశువుల దాణా పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మె ల్యే కోరారు. దీనితోపాటు పశు వైద్యులు అన్ని మండలాలతో అందు బాటులో ఉంటూ పాడి రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ నాగలాపురం మండలం కృష్ణాపురంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యత తీసుకున్న 11 నెలల్లో ఎక్కువమంది బాధితులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నారన్నారు. అలాగే తన ద్వారా పంపిన అన్నీ క్లైములను మంజూరు చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి సహకరించారన్నారు. సత్యవేడు నియోజకవర్గం లోని బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బిజెపిలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశములో రసాభాస




**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న సమావేశం మందిరంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు అధికారుల మధ్య వాదాపవాదాలు చోటుచేసుకున్నాయి, దీనిలో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పాఠశాలలు విలీనం విధానంపై సర్పంచులు సంబంధిత అధికారులను నిలదీశారు. ఈ విషయంపై సర్పంచులు మాట్లాడుతూ మా పంచాయతీలలో లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాల భవనాలు నూతనంగా నిర్మించి ఉంటే వాటిని వదిలేసి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలో విలీనం చేస్తూ ఆ పాఠశాలకు పిల్లలు మూడు కిలోమీటర్లు పోవాలంటే ఎలా అంటూ సంబంధిత అధికారి ఎంఈఓ ను నిలదీశారు నిలదీ శారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలు విలీన విధానం ప్రభుత్వం ఏ విధంగా అయితే జీవో పాస్ చేసిందో అదేవిధంగా పాఠశాల ఎస్ఎంసి కమిటీతో మాట్లాడి నిర్ణయాలు తీసుకుని జిల్లా అధికారులకు పంపించడం జరిగింది అని తెలిపారు. గ్రామంలో సర్పంచ్‌గా మేము ఉన్నప్పుడు సమావేశం సమయంలో మాకు తెల పాలి కదా అని సర్పంచులు విరదీశారు,మా పిల్లలు పక్క గ్రామానికి పోవడం నాకు ఇష్టం లేదంటూ తల్లిదండ్రులు మా వద్ద కొచ్చి మమ్మల్ని నిలదీస్తూ ఉన్నారని సర్పంచులు తెలియజేశారు. అనంతరం వ్యవసాయం, కరెంటు, వైద్యం,ఉపాధి, పొదుపు, హౌసింగ్,మొదలగు శాఖ అధికారులు వారి యొక్క విధులు గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపిపి దువ్వూరు సుజాతమ్మ, మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు గోపాల్ రెడ్డి, ఎంపీడీవో గోవర్ధన్, తాసిల్దార్ శైల కుమారి, జడ్పిటిసి రమేష్, సిడిపిఓ శారదాంబ పలు శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు మొదలగు వారు పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల అప్రమత్తత అవసరం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంధ్య అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో పెరుగుతున్న డెంగ్యూ జ్వరాల ముప్పు గురించి అవగాహన కల్పిం చారు. అధిక జ్వరం, తలనొప్పి, దద్దుర్లు, కండరాలు, కీళ్లలో నొప్పిలు డెంగ్యూ యొక్క లక్షణమన్నారు. దీంతో పాటు తీవ్రమైన కేసులకు గణ నీయమైన రక్తస్రావం, షాక్ సంభవించవచ్చడం కూడా జరుగుతుంద న్నారు. ఈ సమయంలో డెంగ్యూ ప్రాణాంతకం కావచ్చు.ఇది ఆడ ఏడిస్ దోమల ద్వారా వ్యాపిస్తుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్, విజయ, ఏఎన్ఎం జబ సెల్వి, చంద్రశేఖర్, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడికి నివాళులు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు దాసరి సంపంగి అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి సంపంగి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులకు వైకాపా అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. వీరి వెంట ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపా ధ్యక్షులు గురువారెడ్డి, ఎంపీపీ సరిత జనార్ధన్, యువ నాయకుడు శ్యామ్, స్మైలా, స్థానిక సర్పంచ్ డిల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు కోటిరెడ్డి బాబు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి చందురాజు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గోవింద్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ యేసయ్య, జిల్లా క్రియా శీలక కార్యదర్శి కుప్పయ్య, రిటైర్డ్ టీచర్ దొరస్వామి, ప్రసాద్ రెడ్డి, హరి రెడ్డి, యుగంధర్,మణి, ముత్యాలు, బాబు, మహేష్ ఉన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు, వ్యాపార వేతలు అప్రమత్తంగా ఉండాలి

**- శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రాంతంలో సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి సూచనలతో సైబర్ నేరాలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపు నిచ్చారు.

## ఆగి ఉన్న లారీ ను ఢీకొని యువకుడి మృతి



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మండ లంలోని తొండవాడ సమీపంలోని సర్వీస్ రోడ్డులో నిలబడి ఉన్న లారీని ఢీకొని ద్విచక్ర వాహనందారుడు మృతి.మృతుడు తమిళనాడు కాట్పాడికి చెందిన ప్రసన్న(23)గా గుర్తించారు. మృతుడు కాట్పాడి నుంచి తిరుపతికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఈ సంఘటన జరిగింది. చంద్రగిరి కి హైవే సమీపంలో ఉన్న డాబాల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. పగలు ,రాత్రి సమయాలలో వాహనాలు హైవే రోడ్డు లో పార్కింగ్ చేయడం వల్ల తరచూ ప్రమాదాలు. కొన్ని డాబాలు యాజమానులు నిర్లక్ష్యంగా సమాధానం. ఇప్పటికైనా అధికారులు,పోలీసులు స్పందించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# ఎస్ఎస్‌డీ టైం స్లాట్ టోకెన్స్ పేరుతో భారీ మోసం

### బెంగళూరు ట్రావెల్స్ నిర్వాకం చూస్తే షాక్ కాక మానరు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం నుంచి 35 మంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. స్వామి వారిని దర్శించుకోవాలనే ఆతృతతో క్యూలైన్స్‌కు చేరుకున్నారు. భక్తులందరు టీటీడీ సిబ్బంది టికెట్ల తనిఖీ దాటుకొని ఒక్కొక్కరుగా ముందుకు వెళ్తూ ఉన్నారు. అయితే ఈ క్రమంలో 35 మంది కన్నడ భక్తులను టికెట్ల వెరిఫికేషన్ కౌంటర్ వద్ద వెనక్కు పంపారు. మీదగ్గర సర్వదర్శనం టోకెన్స్ లేవని చెప్పడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మీరు తెచ్చిన టోకెన్స్ నకిలీ, టీటీడీ టోకెన్స్ ఇలా ఉంటాయని సిబ్బంది చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో వెళ్లిపోయారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన వర్షా ట్రావెల్స్‌తో కన్నడ భక్తులు ట్రావెల్స్, టికెట్స్ బుకింగ్ చేసుకున్నారు. ట్రావెల్స్, దర్శనం కొరకు ఒక్కొక్క భక్తుడి నుండి రూ.3,350 నగదు వసూలు చేశారు. సర్వదర్శనం పేరుతో నకిలీ దర్శన టికెట్లు కటాయించారు. బెంగళూరు నుండి తిరుపతికి రవాణా ఖర్చు తోపాటు దర్శనం కల్పిస్తామని నమ్మించారు. తీరా నకిలీ టికెట్లని తెలడంతో బోరుమంటున్నారు భక్తులు. ఆ దేవదేవుని ఫోటోతో ఉన్న టికెట్లు జారీ చేయడంతో నిజమేనని నమ్మి మోసపోయినట్లు భక్తులు వాపోతున్నాడు. దీనిపై టీటీడీ స్పందించి కఠినంగా ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# చంద్రగిరి నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం గురువారం చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. చంద్రగిరి పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రారంభ దశలో ఉన్న నూతన ఎంపీడీవో కార్యాలయం, గోవింద ధామం నిర్మాణం, అలాగే పెండింగ్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయ నిర్మాణంపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 6 మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుండి వివరాలు తీసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, అవసరమైన వివరాలు అందించితే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.



# పార్టీ అధిష్టానం పిలుపుతో లోకేష్‌ను కలిసిన డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం

### బాలసుబ్రమణ్యంకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి...?

**తిరుపతి, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుతో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వచ్చి తనను కలవమని పిలుపునివ్వటంతో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం హుటా హుటిన బయలుదేరి అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం కలిశారు. నారా లోకేష్‌కు కోడూరు బాలసుబ్రమణ్యం శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. తిరుపతి నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో తాజా పరిస్థితితో పాటు పలు విషయాలపై చర్చించి అధినాయకుడు నారా లోకేష్ తగుసూచనలు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీని అంట పెట్టుకుని, పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తున్న వారికి రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. కడపలో ఈనెలాఖరిలో జరగబోయే మహానాడులో తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరినట్లు చెప్పారు. అలాగే మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి వరించింది. ఆ పదవి పట్ల మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పూర్తి అసంతృప్తిగా ఉన్నారని, ఆమెకుప్రకటించిన పదవీపట్ల సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం భేటీలో మంత్రి నారాలోకేష్ ఆరా తీసినట్లు సమాచారం. మంత్రిని కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, తెలుగు యువత రాష్ట్ర నేత మధుబాబులు ఉన్నారు. త్వరలో ప్రకటించబోయే రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యంకు మంచి ప్రాధాన్యత కలిగిన పదవి లభించే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.



# తిరంగా ర్యాలీ విజయవంతం

### పాశం సునీల్‌కు ఘన స్వాగతం పలికిన టిడిపి నేతలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో శుక్రవారం నిర్వహించిన దేశం కోసం- మనం సైతం అనే నినాదంతో నిర్వహించిన తిరంగా ర్యాలీ విజయవంతం అయింది. ముందుగా వాకాడుకు చేరుకున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు అధికారులు, టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సునీల్ కుమార్‌కు గజమాలతో సత్కరించారు. వాకాడు అశోక పిల్లర్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, దువ్వూరు మధు రెడ్డి, సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, బిజెపి ఇన్చార్జి గూడూరు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి,సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ రామయ్య, టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు మట్టం శ్రావణి, చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యులు దువ్వూరు భారతమ్మ, వాకాడు మాజీజడ్పిటిసి సభ్యులు బత్తిన ప్రమీల, కోట వాకాడు చిట్టమూరు మండలాలు చెందిన పలువురు టిడిపి నాయ కులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# హంద్రీనీవా సుజల స్రవంతి రెండవ దశ ఉపకాలవ పనుల పరిశీలన

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని దాసార్లపల్లి వద్ద జరుగుతున్న హంద్రీ నీవా సుజల స్రవంతి రెండవ దశ కుప్పం ఉపకాలువ పనులను పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి కలసి పరిశీలించిన నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు..హంద్రీనీవా కెనాల్ పరిధిలో చెరువులకు, ఓటిలు పెట్టి నీరందించమని చంద్రబాబు సూచించారు. గత ఐదేళ్ల పాలనలో హంద్రీనీవా కాలువల్లో తట్ట మట్టి గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయలేదు. మన ప్రభుత్వంలో హంద్రీనివా పనులు రాత్రింపవాళ్ళు పని చేయడం వలన పనులు పరుగులు పెడుతున్నాయి.జులై చివరి నాటికి హంద్రీనీవా కాలువల పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు చేస్తున్నాం.పుంగనూరు బ్రాంచ్ కెనాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు సైతం జూన్ 15 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. గత అయిదేళ్లలో చేయలేని పనులను ఏడాదిలోనే చేసి చూపిస్తున్నాం.చంద్రబాబు ప్రతి 15 రోజులకు ఒకసారి హంద్రీ నీవా పనులపై సమీక్ష చేస్తున్నారు.రాయల సీమ ప్రాజెక్ట్ ల పనులపై చంద్ర బాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.గతంలో జగన్ మోహన్ రెడ్డి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద భారీ సినిమా సెట్టింగ్ వేసి నీరు వదిలి. హెలిక్యాప్టర్ ఎగిరి పోగానే నీళ్లు మాయం అయ్యాయి. మేము హంద్రీనివా పూర్తి చేశాము. రైతులందరి నీరు అందుతుంది అని రాయలసీమ రైతులను మాటలతో ప్రలోభంలోకి గురి చేసిన వ్యక్తి. గత ప్రభుత్వంలో పెద్ద మంత్రి గా చలామణి అయినా వ్యక్తి మట్టి దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పూర్తి చేయడంపై పెట్టలేదు.ఆ పెద్ద మంత్రిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. దోచుకుతిన్న అవినీతి సొమ్ము అంతా కక్కిస్తాం. మన రాష్టంలో ఇంత దగ్గకోరు రాజకీయాలు చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డే మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ రంగనాథ్, రాంబాబు నాయుడు, మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి సాయి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం ఆలత్తూరు పంచాయతీలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో గంగ జాతర సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో రాహుకాలం పూజలు కుంకుమార్చనలు పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు రక్త స్రావం పై అవగాహన...

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని ఉగ్గుమూడి అంగన్ వాడి వర్కర్ ఆవుల దేవ కటాక్షమ్మ ఆధ్వర్యంలో దామా నెల్లూరు సచివాలయం యం.ఎస్. కె. ప్రియాంక, కార్యదర్శి విజయ లక్ష్మి పర్యేక్షణలో శుక్రవారం కిషోర్ భాలికలకు రక్తస్రావం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా యం.ఎస్. కె. ప్రియాంక మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కిశోర్ బాలికలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండ బ్యుతుస్రావం జరిగిన సమయంలో మీ కుటుంబం లో ముందుగా మీ తల్లులకు తెలియపరిచి ఆమె సూచనలు మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా రక్తస్రావం సమయాల్లో ముఖ్యంగా పరిశుభ్రతను పాటించాలని అన్నారు. వేసవి కాలంలో ఎండలు తీవ్రంగ ఉండం తో వేడి పదార్ధాలు తీసుకో కూడదని, వంటికి మేలు చేసే చలువ పదార్ధాలను మాత్రమే తీసుకో వాలని అన్నారు.



## స్నేహితుడితో మనస్పర్ధాల వల్ల విషయం తాగి యువకుడు మృతి...

**తిరుపతి మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఇద్దరి స్నేహితుల మధ్య మనస్పర్ధలు నెలకొనడంతో వివేక్(21) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురంలో చోటుచేసుకుంది. అలిపిరి ఎస్సై లోకేష్ కుమార్ కథనం మేరకు మృతుడు నెల్లూరు జిల్లా విడవలూరు కు చెందిన వివేక్ తిరుపతి బైరాగి పట్టెడలోని ఓ క్యాటరింగ్ లో కొంతకాలంగా వంట మనిషిగా పనిచేస్తున్నారు. వివేక్ సత్యనారాయణపురంలో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మృతుడు వివేక్ మరో స్నేహితుని మధ్య వివాదం నెలకొంది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన వివేక్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేష్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

# హంద్రీ నీవా కాలువ పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు

**- ఈ కాలువ ద్వారా రైతులకు నీరు అందిస్తాం**
**- రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల**



**శాంతిపురం మేజర్ న్యూస్ :** హంద్రీ నీవా కాలువ పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు చేస్తున్నామని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. హంద్రీనీవా సుజల స్రవంతి – రెండవ దశ కుప్పం ఉప కాలువ పనులను పరిశీలించేందుకు శుక్రవారం సాయంత్రం చిత్తూరు జిల్లా కుప్పం నియోజక వర్గం శాంతిపురం వద్ద రాష్ట్ర జన వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తో కలసి కుప్పం బ్రాంచ్ కెనాల్ కు సంబంధించిన పనుల పురోగతిని హంద్రీనీవా అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ ....రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు సాగునీరు,త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. హంద్రీ నీవా పనుల పురోగతికి నిరంతరంకృషిచేస్తున్నామన్నారు.జులై చివరి నాటికి హంద్రీనీవా కాలువల పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు చేస్తున్నామని తెలిపారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులకు సంబంధించి మట్టి పనులు పూర్తయ్యాయని, సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు మొదట రీచ్, రెండో రీచ్ లో జరుగుతున్న పనుల పురోగతిని పర్యవేక్షించడం జరుగుతున్నదని పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. మంత్రి వెంట ఈ ఎన్ సి వెంకటేశ్వరరావు,ఎస్ ఈ విఠల్ ప్రసాద్,రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ ముని రత్నం, కుప్పం ఆర్డీఓ శ్రీనివాస రాజు, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్,కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగ మాంబ దేవస్థానం చైర్మన్ రవి చంద్ర బాబు,నాయకులు డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు.శుక్రవారం ఏఎల్ పురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాడాక్టర్ రష్మిత మాట్లాడుత ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. ఏ ఎల్ పురం గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, శ్రీలక్ష్మి, సుమతి, స్వర్ణ, రీటా, 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.

## వాకాడులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడులో శుక్రవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అధ్యక్షతన మండల ప్రజల సమస్యల గురించి ప్రజా సమస్యల పరిష్కార వేదికను చేపట్టారు. ఈ వేదికకు మండలం నుంచి ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేశారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు గారు తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రజలు వారి వారి సమస్యలను గూడురు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ దగ్గరికి తీసుకొని వచ్చి విన్నవించుకున్నారు. వారి సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి సమర్పించుకొని కార్యాలయంలో ఇచ్చి రసీదు పొందుకొని వెళ్లారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 115 అర్జీలు రాగా అందులో పెన్షన్‌కు సంబంధించిన 17 అర్జీలు,రెవెన్యూకు సంబంధించిన 64, పి.ఆర్ ఇంజనీరింగ్ సంబంధించి 6,ఆర్.డబ్ల్యు.ఎస్ కు సంబంధించిన అర్జీలు%-4% ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ రామయ్య, టీడీపీ నాయకులు పాపారెడ్డి మనోజ్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, దువ్వూరు మధు రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.





## శ్రీ ప్రసన్న గంగమాంబ 19వ వార్షికోత్సవాలు ప్రారంభం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మఠం గ్రామపంచాయతీ మఠం గ్రామంలో నెలకొని ఉండు శ్రీ ప్రసన్న గంగమాంబ అమ్మవారి 19వ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేకంగా రాహుకాల అభిషేకం చేసి, పూజలు చేశారు.అనంతరం గణపతి పూజ, చాటింపు, విజయ పతాక స్థాపనం చేశారు. అమ్మవారికి మహా మంగళారతి ఇచ్చారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తాదులు పాల్గొన్నారు.